క్లుప్తంగా

నాటుడు సరే .. రక్షణ ఏది?



జనగామ రూరల్ : పచ్చదనం ఉండేలా సుందరీకరణలో భాగంగా పట్టణంలో డివైడర్ల మధ్యలో అధికారులు ఆర్భాటంగా మొక్కలు నాటారు. కాగా వాటిని రక్షించడాన్ని విస్మరించారు. పట్టణంలోని అంబేడ్కర్ నగర్ నుంచి వరంగల్ వెళ్లే దారిలో మున్సిపల్ అధికారులు నాటిన మొక్కలు మేకలకు ఆహారం అయ్యాయి.

వేంకటేశ్వరస్వామి వారకల్యాణం



చిల్పూరు : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం వారకల్యాణం వేడుకగా సాగింది. ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల మంత్రోచ్చారణల నడుమ కల్యాణం వైభవంగా జరిగింది. జిల్లా వైద్యాధికారి రవీందర్‌గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించగా సింగారం ఐనవోలుకు చెందిన చిలుపూరి కవిత-రవీందర్‌రెడ్డి, తిరుమలగిరికి చెందిన వెంకటలక్ష్మి-క్రాంతికుమార్, హైదరాబాద్‌కు చెందిన నందూరి ప్రపోజి సాంబశివరావు-పుణ్యవతి దంపతులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, నాయకులు సంపత్‌రాజు, వేల్పుల గట్టయ్య, జంగిటి కుమార్, శ్యాంసుందర్‌రెడ్డి, సిబ్బంది రమేష్, వీరన్న, మల్లిఖార్జున్, లక్ష్మి, స్వరూప, కృష్ణ, మహేష్, హరిశంకర్, రాజేష్, విశాల్, శేఖర్, అజయ్, రాములు, వసంత పాల్గొన్నారు.

ఎక్స్‌పో పోస్టర్ల ఆవిష్కరణ



జనగామ రూరల్ : జిల్లా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎక్స్‌పో పోస్టర్లను కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ శివలింగయ్య శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కామని రాము, నాయకులు లింగమూర్తి, గోలి చంద్రప్రకాశ్, వలబోజు శ్రీనివాస్, తాండ్ర ప్రవీణ్, నిమ్మ కృష్ణారెడ్డి, చింతకింది వేణు, దిలీప్, శ్రీనివాస్, సూరిబాబు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

మైక్‌సెట్ బహూకరణ

పాలకుర్తి టౌన్ : మండలంలోని గూడూరు గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌కు 2002-03 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు శనివారం రూ.20 వేల విలువైన మైక్‌సెట్‌ను బహూకరించారు. మైక్‌సెట్‌ను హెచ్‌ఎం వెంకటేశ్వర్‌రావుకు అందజేశారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు రాపర్తి నాగరాజు, బెల్లి రమేశ్, ఉప్పనూతుల వెంకన్న, శ్రీను, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాదీక్షకు తరలిన నాయకులు



సాక్షి నెట్‌వర్క్ : తెలంగాణలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే నినాదంతో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో తలపెట్టిన ఆర్యవైశ్య మహాదీక్షకు జనగామ, పాలకుర్తి, స్టేషన్ ఘన్‌పూర్, జఫర్‌గఢ్, నర్మెట్ట మండలాల ఆర్యవైశ్యులు, నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

గౌడ గర్జన సభను విజయవంతం చేయాలి

జఫర్‌గఢ్ : నేడు (ఆదివారం) హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో తలపెట్టిన గౌడ గర్జన సభను విజయవంతం చేయాలని గౌడ జేఏసీ ఉమ్మడి జిల్లా కోకన్వీనర్ గడ్డం రాజు కోరారు. ఆ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఓబులాపూర్‌లో గౌడ గర్జన సభ వాల్‌పోస్టర్లను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మేర్గు నర్సింగం, తాళ్లపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

రఘునాథపల్లి : మండలంలోని ఇబ్రహీంపూర్‌కు చెందిన సుద్దాల యాదమ్మ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబానికి గ్రామ ఆటో యూనియన్ అధ్యక్షుడు దోరగొల్ల రవియాదవ్ శనివారం 25 కేజీల బియ్యం అందజేశారు. తొలుత బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

స్టేషన్‌ఘన్‌పూర్ : క్రీడలతో విద్యార్థుల్లో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఏసీపీ శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక జెడ్పీ సెకండరీ స్కూల్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్‌ఐ మండల స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఎంపికల పోటీలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏసీపీ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. విద్యార్థుల్లో చదువుల్లోనే కాకుండా క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గన్ను నర్సింహులు, హెచ్‌ఎం షారోనీ, పీఈటీ గీరెడ్డి ప్రమోద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి : మండలంలోని వెల్ది మోడల్ స్కూల్‌లో నిర్వహించిన మండలస్థాయి పోటీల ముగియగా నిర్వహించిన సభలో విద్యాశాఖ మండల నోడల్ అధికారి రఘునందన్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ కొయ్యడ మల్లేష్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: మండలంలోని కూనూర్ ప్రభుత్వ హైస్కూల్‌లో నిర్వహించిన మండల స్థాయి పోటీలు ముగియగా ఎంపికైన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసపత్రాలను అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ పర్వేజ్, ఎంపీటీసీ శిరబోయిన సంధ్య శ్రీనివాస్, ఎస్‌ఎంసీ చైర్మన్ ఎల్లాచారి, దాతలు రాజిరెడ్డి, నరహరి, తదితరులు పాల్గొన్నారు.



స్టేషన్ ఘన్‌పూర్ : ప్రతిభ చాటిన విద్యార్థులతో ఏసీపీ శ్రీనివాసరావు, తదితరులు

బచ్చన్నపేట : మండలంలోని కొన్నె గ్రామంలో విద్యార్థులకు సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్ స్పోర్ట్స్ డ్రెస్‌లు అందించి మాట్లాడారు. మండల స్థాయిలో ప్రతిభ చాటాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శోభారాణి, పీఈటీ శేఖర్, వార్డు సభ్యుడు దశరథ, తదితరులు పాల్గొన్నారు.

చిల్పూరు : మండలంలోని మల్కాపూర్‌లోని ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో నిర్వహింపోటీల్లో ప్రతిభ చాటి జిల్లాస్థాయికి ఎంపికవగా వారికి శనివారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడల నిర్వాహక దాత, యువజన నాయకుడు కేశిరెడ్డి రాకేశ్ మాట్లాడారు. కార్యక్రమానికి హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి అధ్యక్షత వహించగా పీడీ సుక్కమ్మ, సర్పంచ్ కొంగరి రవి, ఉపసర్పంచ్ వంశి, మీసేవ నిర్వాహకులు ఊర సతీశ్, మేరీ, థెరిస్సా, ఎంపీటీసీ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి పన్నీరు మధుసూదన్, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాల మాఫీలో అలసత్వం

బచ్చన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన పంట రుణాలను మాఫీ చేయడంలో అలసత్వం వహిస్తోందని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ఈ మేరకు ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ఐదేళ్లుగా అమలు చేయలేదన్నారు. ఈ క్రమంలో అప్పుకు సమానంగా వడ్డీ పెరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేసే రుణ మాఫీ సాయం వడ్డీకే సరిపోతున్నట్లు చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులకు వెంటనే రుణ మాఫీ డబ్బులను నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు నల్లగోని బాలకిషన్‌గౌడ్, ఎల్లయ్య, యాదగిరి, ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు కడియం శ్రీహరికి లేదు

స్టేషన్‌ఘన్‌పూర్ : తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి లేదని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీశ్ అన్నారు. డివిజన్ కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఘన్‌పూర్‌కు డిగ్రీ కళాశాల తీసుకురాలేదని చెప్పారు. కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు.

మరమ్మతులకు నోచుకోని హైమాస్ట్ లైట్లు

తరిగొప్పుల : మండల కేంద్ర ప్రధాన కూడలి, పోలీస్‌స్టేషన్, టీసీబీ చర్చి, ఆగాపే అనాథ వృద్ధాశ్రమం, మార్కండేయ ఆలయ సమీపంలోని హైమాస్ట్ లైట్లు పని చేయకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. వీధి లైట్ల నిర్వాహణను ప్రైవేట్ సంస్థకు అప్పగించడంతో మరమ్మతుల పట్ల నిర్లక్ష్యం నెలకొంది. అధికారులు, పాలకవర్గం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

దినచర్యలో పరిశుభ్రత ఒక భాగం

లింగాలఘణపురం : పరిశుభ్రతను దినచర్యలో ఒక భాగంగా పీవీఆర్ స్కూల్ కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి అభివర్ణించారు. మండలంలోని ఆ స్కూల్‌లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంపై శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతీ ఒక్కరు విధిగా వారానికి రెండు గంటలు శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ చైర్‌పర్సన్ శ్రీలతారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలంలోని పలు గ్రామాల్లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించారు. వీధుల్లో సర్పంచ్‌లు, అధికారులు పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించి మాట్లాడారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి శ్రమదానం చేశారు.



లింగాల ఘణపురం: మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

దేవరుప్పుల : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ మైదం శ్రీలక్ష్మి కోరారు. మండలంలోని ధర్మగడ్డ తండా గ్రామ పంచాయతీ ఆవరణలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూజ పర్యవేక్షణలో శనివారం నిర్వహించిన ప్రత్యేక వైద్యశిబిరంలో శ్రీలక్ష్మి మాట్లాడారు. కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నీటి నిల్వల్లో దోమలు వ్యాప్తి చెందిన డెంగ్యూ, మలేరియా, మెదడు వాపు వ్యాధులు విస్తరించే అవకాశాలు ఉంటాయని చెప్పారు. పంచాయతీ సిబ్బంది పారిశుధ్య నివారణ పనులకు తోడ్పాటు అందిస్తూ విధిగా ప్రతీ ఒక్కరు శుభ్రతకు పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు సునీత ఆంజనేయులు, సూపర్‌వైజర్ భాగ్యశ్రీ, ఏఎన్‌ఎంలు జ్యోతి, సృజన, ఆశావర్కర్లు ఎలెంద్ర, విజయ, సరిత తదితరులు పాల్గొన్నారు.



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ మైదం శ్రీలక్ష్మి

చేనేత పొదుపు పథకంలో చేరండి

బచ్చన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పొందడానికి చేనేత కార్మికులు చేనేత పొదుపు పథకంలో చేరాలని హ్యాండ్లూమ్ శాఖ ఏడీ చౌడేశ్వరి కోరారు. మండల కేంద్రంలోని పద్మశాలి భవన్‌లో శనివారం నిర్వహించిన శ్రీ సిద్దేశ్వర సిల్క్స్ సొసైటీ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్మికులకు గుంట మొగ్గాల స్థానంలో స్టాండ్ మొగ్గాలను, కొత్త జియో ట్యాగ్ నెంబర్లు ఇస్తామని తెలిపారు. చేనేత మిత్ర డబ్బులు అందేలా చూస్తామన్నారు. చేనేత ఏడీని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఘనపురం నాగేశ్, నరేశ్, కొండ సిద్దయ్య, మంగళంపల్లి కృష్ణమూర్తి, బాల్‌రాజు, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



ఏడీ చౌడేశ్వరిని సన్మానిస్తున్న కార్మికులు

బీరప్పగడ్డ గణేశుడి నిమజ్జనం

జనగామ : పట్టణంలోని బీరప్పగడ్డలో గణేష్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. అసోసియేషన్ ప్రతినిధులు, భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఊరేగింపు నిర్వహించారు. నెల్లుట్ల చెరువులో గణేశుడి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.

అన్నదానం

దేవరుప్పుల : కడవెండి పడమటితోటలో బీఆర్‌ఎస్ సమన్వయకర్త పల్ల సుందర్‌రామిరెడ్డి సహకారంతో ఉపసర్పంచ్ కె.నగేష్ ఆధ్వర్యంలో మహాఅన్నదానం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి రవి, అధికార ప్రతినిధి హన్మంతు, సర్పంచ్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం దంపతులకు లడ్డూ అందజేత

రఘునాథపల్లి : మండల కేంద్రంలోని శివపుత్ర యూత్ వినాయకుడి లడ్డూను నిర్వాహకులు ముస్లిం మతానికి చెందిన దస్తగిరి దంపతులకు అందజేశారు. దస్తగిరి దంపతులు భక్తిశ్రద్ధలతో నవరాత్రుల్లో పాల్గొనగా వేలం నిర్వహించకుండానే నిర్వాహకులు వారికి లడ్డూ అందించారు.

'సర్పంచ్ కొడుకుపై చర్యలు తీసుకోవాలి'

రఘునాథపల్లి : అక్రమంగా తమ భూమిని పట్టా చేయించుకున్న ఇబ్రహీంపూర్ సర్పంచ్ కొడుకుపై చర్యలు తీసుకుని దొంగ పట్టాను రద్దు చేయాలని కోరుతూ పీఏసీఎస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితులు తహసీల్దార్ యుగేంధర్‌కు ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 386లో గాజులపాటి అంజయ్యకు 3.22 ఎకరాల భూమి ఉండగా రికార్డులో 2.07 ఎకరాలు మాత్రమే నమోదైనట్లు పేర్కొన్నారు. ఇదే సర్వే నంబర్‌లో పత్రాలు లేకుండానే సర్పంచ్ కుమారుడు దొరగొల్ల యాదగిరి 2021లో బై నంబర్‌పై 1.17 ఎకరాల భూమి పట్టా చేయించుకున్నట్లు తెలిపారు. తదనంతరం సదరు భూమిని యాదగిరి కొడుకు మల్లేశ్ పేరిట అక్రమంగా పట్టా చేసినట్లు వివరించారు. ఫిర్యాదు చేసిన వారిలో పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్, పోకల శ్రీనివాస్, చింత నరేష్, మేడిపెల్లి నరేష్, రాజుతోపాటు బాధితులు గాజులపాటి శ్రీనివాస్, మైసారావు, కిషన్‌రావు, యాదగిరి తదితరులున్నారు.

అవగాహనతోనే హక్కుల పరిరక్షణ



బచ్చన్నపేట : తహసీల్దార్‌ను సన్మానిస్తున్న సర్పంచ్ స్వామి, గ్రామస్తులు



లింగాల ఘణపురం : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సురేందర్

బచ్చన్నపేట : అవగాహన కలిగి ఉండడం ద్వారానే హక్కులను పరిరక్షించుకోగలమని తహసీల్దార్ విశాలాక్షి తెలిపారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మండలంలోని వంగ సుదర్శన్‌రెడ్డి నగర్‌లో సర్పంచ్ కోనేటి స్వామి అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలు హక్కులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఎవరైనా వివక్ష పాటిస్తే ఫిర్యాదు చేయాలన్నారు. తహసీల్దార్‌ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జైహింద్, యాదగిరి, గణేశ్, అన్వర్, సిద్ధిరాములు, అనసూర్య, మంగ, నరేశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్షను రూపుమాపాలి

లింగాలఘణపురం : మండలంలోని కొత్తపల్లిలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవానికి సర్పంచ్ స్రవంతి అధ్యక్షత వహించగా ఎంపీడీఓ సురేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కుల వివక్షను రూపుమాపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మంగమ్మ, ఆర్‌ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిలో విఫలం

● బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్లు

రఘునాథపల్లి : స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధిలో పాలకులు విఫలమయ్యారని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రంగు శేఖర్ గౌడ్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడారు. రెండు దశాబ్దాలకుపైగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నియోజకవర్గంలో పదవులు అనుభవిస్తున్నా అనుచరుల కోసం తప్ప ప్రజాసంక్షేమానికి చేసిందేమీ లేదన్నారు. రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగరేసేందుకు శ్రేణులు కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేశం యాదవ్, సీనియర్ నాయకులు కల్వగూరి ప్రభాకర్, వల్లాల ఉపేందర్, యాదగిరి, తదతరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్ : మండలంలోని తమ్మడపల్లి (ఐ)లో జరిగిన సమావేశంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడారు. అనంతరం వివిద పార్టీల నుంచి పలువురు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సురేష్‌గౌడ్, నాయకులు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

'కేంద్ర' పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

బచ్చన్నపేట : కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులను బీజేపీ రాష్ట్ర నాయకుడు ముత్యాలు కోరారు. మండల కేంద్రంలోని లిమ్రా గార్డెన్‌లో మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశానికి ముత్యాలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలోని బూత్ స్వశక్తి కరణ్, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌ల, బూత్ అధ్యక్షుల జాబితాను పరిశీలించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పెండెం నాగేష్, చిమ్మల నరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రఘునాథపల్లి : మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ప్రజాసమస్యలపై ఉద్యమాలు

పాలకుర్తి టౌన్ : ప్రజాసమస్యలపై బీజేపీ ఉద్యమాలు నిర్మిస్తుందని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శానబోయిన శివరాజ్ తెలిపారు. 'బీజేపీ ప్రవాస్ యోజన'లో భాగంగా స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతూనే స్థానిక సమస్యలపైనా పోరాడుతూ పార్టీ బలోపేతం కోసం శ్రేణులు సైనికుల్లా పని చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, అసెంబ్లీ నియోజకవర్గ కమిటీ కన్వీనర్ పూసాల శ్రీమాన్, మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, నిరంజన్ రెడ్డి, రామారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీఐ ఔదార్యంతో క్షతగాత్రులకు సత్వర వైద్యం

పాలకుర్తి టౌన్ : సీఐ ఔదార్యంతో క్షతగాత్రులకు సత్వరమే వైద్యం అందింది. వివరాలిలా.. పాలకుర్తి నుంచి స్టేషన్ ఘన్‌పూర్ వెళ్తున్న ఆటో గూడూరు శివారులో శనివారం అదుపు తప్పి బోల్తా పడింది. అదే సమయంలో స్టేషన్ ఘన్‌పూర్ నుంచి పాలకుర్తికి వస్తున్న సీఐ విశ్వేశ్వర్ వెంటనే స్పందించారు. ఆటోలో ప్రయాణిస్తూ గాయాలపాలైన వారిని 108 వాహనానికి సమాచారం అందించి ప్రథమ చికిత్స కోసం ఆస్పత్రికి పంపించారు.

సోషల్ మీడియా కోకన్వీనర్ నియామకం

బచ్చన్నపేట : బీజేపీ సోషల్ మీడియా జిల్లా కోకన్వీనర్‌గా మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన గద్ద రాజును నియమించారు. ఈ మేరకు రాజుకు పార్టీ జిల్లా అధ్యక్షుడు దశమంత్‌రెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడారు. తనను నియమించినందుకు జిల్లా అధ్యక్షుడికి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

బైక్ దొంగ అరెస్టు, రిమాండ్

తరిగొప్పుల : బైక్‌ను దొంగతనం చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్ తెలిపారు. మండలంలోని బొత్తలపర్రె శివారు బొడ్రాయితండాకు చెందిన ముడికె చందర్ సెప్టెంబర్ 27న రాత్రి తన ఇంటి ఎదుట ద్విచక్ర వాహనాన్ని పార్కు చేశాడు. వాహనం చోరీకి గురైనట్లు మరుసరి రోజు ఉదయం గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మండలంలోని మరియాపురం చౌరస్తా వద్ద శనివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని కట్కూర్ గ్రామానికి చెందిన గొల్లెన సురేశ్ దొంగిలించిన బైక్‌తో పట్టుబడ్డాడు. అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించారు.

కాంగ్రెస్ నాయకుల నివాళి

రఘునాథపల్లి : మండల కేంద్రానికి చెందిన మడిపోజు స్వప్న (40) శనివారం అనారోగ్యంతో మృతి చెందగా ఆమె దేహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, జిల్లా నాయకులు గాదె మహేందర్‌రెడ్డి, కడారి చిన్ననాగేష్, కడారి రవి, గుండ వెంకటయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నేడు సీనియర్ సిటిజన్లకు సన్మానం

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని రైతు వేదిక భవనం వద్ద సీనియర్ సిటిజన్లకు నేడు (ఆదివారం) సన్మానం చేయనున్నట్లు తహసీల్దార్ విశాలాక్షి తెలిపారు. 80 ఏళ్లకుపైబడ్డ ఓటర్లను సన్మానిస్తామని చెప్పారు. సీనియర్ సిటిజెన్లు హాజరు కావాలని కోరారు.

నాటిక ప్రదర్శన

జనగామ రూరల్ : డాక్టర్ అంబేడ్కర్ జీవితంపై అభ్యుదయ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'సంఘం శరణం గచ్ఛామి' నాటికను నేడు (ఆదివారం) శివునిపల్లిలోని కేఆర్ గార్డెన్‌లో సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు ప్రదర్శించనున్నట్లు కలెక్టర్ శివలింగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏర్పాట్లు చేయాలని ఎస్సీ సంక్షేమ అధికారి కోర్నెలియస్‌ను కలెక్టర్ ఆదేశించారు.

ఉచిత వైద్యశిబిరం

పాలకుర్తి టౌన్ : మండల కేంద్రంలోని పోతన జూనియర్ కళాశాల రోడ్డులో ఆరాధ్య డయాగ్నస్టిక్స్ ఆధ్వర్యంలో నేడు (ఆదివారం) ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ఎండీ చిలుకమారి నాగేశ్వర్ శనివారం ప్రకటనలో తెలిపారు.

ఎమ్మెల్సీ పల్లాను కలసిన నాయకులు

తరిగొప్పుల : ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు దామెర ప్రభుదాస్, మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి అనితా రాజేశ్వర్ గౌడ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు లింగం, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

జనగామ రూరల్ : ఏనుగు నర్సిరెడ్డి, సంధ్యారాణి జన్మదిన నేపథ్యంలో పట్టణంలోని వీవర్స్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనీయం ఆధ్వర్యంలో శనివారం నోట్ బుక్కులు పంపిణీ చేశారు.

ఫొటోగ్రాఫర్ల సంఘం కమిటీ ఎన్నిక

నర్మెట : ఫొటో, వీడియోగ్రాఫర్ల సంఘం మండల కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి వలబోజు శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఎక్కలదేవి జనార్దన్ ఆధ్వర్యంలో సభ్యులు మండల కేంద్రంలోని వినాయక గార్డెన్స్‌లో శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వలబోజు రమేశ్, గౌరవ అధ్యక్షుడిగా కొంపెల్లి భాస్కర్, ఉపాధ్యక్షుడుగా బొడికె వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి గుండేటి రాంచందర్, సహాయ కార్యదర్శిగా ముదిగొండ అరుణ్‌కుమార్, కోశాధికారిగా కరుణాకర్, ఆర్గనైజర్‌గా గోల్కొండ లక్ష్మణ్ ఎన్నికయ్యారు.

నివాళి

లింగాలఘణపురం : మండలంలోని నేలపోగులకు చెందిన ఆకుల చిన్నసోమయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందగా ఆయన దేహానికి సర్పంచ్ దూసరి గణపతి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.5 వేల సాయం అందించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అంజనేయులు, నాయకులు చిన్నకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బీఎంపీ కార్యాలయం ప్రారంభం

పాలకుర్తి టౌన్ : మండల కేంద్రంలో బహుజన ముక్తి పార్టీ (బీఎంపీ) కార్యాలయాన్ని జాతీయ అధ్యక్షుడు ప్రవేంద్ర సింగ్ ప్రతాప్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజవర్గం నుంచి పార్టీ అభ్యర్థిగా ఓయూ ఉద్యమకారుడు నరేందర్ పవార్ పోటీ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అంసోల్ లక్ష్మణ్, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వల్లి ప్రభాకర్, ఎస్‌టీపీఎఫ్ రాష్ట్ర చైర్మన్ దాసరి అజయ్‌కుమార్, ప్రొఫెసర్ ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

రైలు నుంచి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఘన్‌పూర్-ఇప్పగూడెం రైల్వేస్టేషన్ల మధ్య భాగల్లు వద్ద గుర్తు తెలియని రైలు నుంచి పడి ఓ గుర్తు తెలియని వ్యక్తి (40) మృతి చెందాడు. ఈ ఘటన శనివారం తెలవారుజామున జరిగింది. కాజీపేట జీఆర్‌పీ హెచ్‌సీ రేవూరి రమణారెడ్డి కథనం ప్రకారం సికింద్రాబాద్ నుంచి కాజీపేట వైపునకు వెళ్తున్న గుర్తు తెలియని రైలు నుంచి వ్యక్తి జారిపడి మృతి చెందాడు. మృతుడిని ఎవరైనా గుర్తిస్తే 87126 58609 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

వ్యక్తి అదృశ్యం

చెన్నారావుపేట : వ్యక్తి అదృశ్యమైన ఘటన మండలంలోని నంబర్ 3 కాలనీలో వెలుగులోకి వచ్చింది. ఏఎస్సై లక్ష్మణమూర్తి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బర్ల యాకయ్య 25న ఇంట్లో నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదు. అతడి ఆచూకీ లభించకపోవడంతో యాకయ్య భార్య మంజుల పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

ఎమ్మెల్సీ కడియం చొరవతో అభివృద్ధి

స్టేషన్‌ఘన్‌పూర్ : ఎమ్మెల్సీ కడియం శ్రీహరి చొరవతో గ్రామాభివృద్ధి జరుగుతోందని సర్పంచ్ పోగుల సారంగపాణి తెలిపారు. మండలంలోని చాగల్లు శివారులోని కమ్మరిపేటలో కోటి రూపాయల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. తొలుత సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు.

పాఠశాల ఆవరణలో మద్యం సేవిస్తే చర్యలు

చిల్పూరు : ఇక నుంచి పాఠశాల ఆవరణలో ఎవరైనా మద్యం సేవిస్తే చర్యలు తప్పవని సర్పంచ్ మారేపల్లి తిరుమల తెలిపారు. మండలంలోని రాజవరం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం ఉదయం మద్యం బాటిళ్లను గుర్తించిన ఉపాధ్యాయులు సమాచారం అందించడంతో సర్పంచ్ స్పందించారు. పంచాయతీ కార్యదర్శి హైమావతి, కారోబార్ గూడూరు భాస్కర్ సిబ్బందితో మద్యం బాటిళ్లను తొలగింపజేశారు. పాఠశాల ఆవరణలో మద్యం తాగడాన్ని సహించేది లేదన్నారు.